ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 09, ఆగస్టు 2023

## రేవంత్ పిండం వ్యాఖ్యలపై.. ఎమ్మెల్యే కాలేరుతో కలసి మంత్రిజగదీష్ రెడ్డి కౌంటర్


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 9:** కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డిపై విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలనకు పిండం పెడతామంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి జగదీష్ రెడ్డి ఇయ్యాల హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలసి తప్పుబట్టారు. రాజకీయ కక్షలతో కేసీఆర్ ఏనాడు వ్యవహరించలేదని తెలిపారు. పాలించమని ప్రజలు కేసీఆర్‌కు అధికారమిచ్చారని పేర్కొన్నారు. లాంటి నీచమైన మాటలు మాట్లాడమని కేసీఆర్ తమకు నేర్పలేదని అన్నారు. రేవంత్ కాంగ్రెస్‌కు పిండే పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి జగదీష్ విమర్శించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ ఇవ్వక, నీళ్ళు ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను ఇబ్బందులు పెట్టిన పార్టీ నుంచి వచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఆయన ప్రతిసారీ గుర్తుచేస్తున్నది వాళ్ల పార్టీ(టీడీపీ) చరిత్రనేనని దుయ్యబట్టారు. దుర్మార్గమైన పార్టీల నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి, ఆంధ్ర తొత్తులకు తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టిన ద్రోహి అని మంత్రి ధ్వజమెత్తారు.



మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలసి మాట్లాడుతున్న మంత్రి జగదీశ్ రెడ్డి



కేరళ పేరును మార్చండి.. కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం..
2



జాబిలి చేరువకు చంద్రయాన్-3..?
2



ఐటీ హబ్ అంటే కేవలం బిల్డింగ్ కాదు.. యువత ఆకాంక్షలకు ప్రతిబింబం : మంత్రి కేటీఆర్
2

గోల్నాక హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ 31వ వార్షికోత్సవం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



# క్రిస్టియన్ల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

## - ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 9:** క్రిస్టియన్ల అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పష్టం చేశారు. ఇయ్యాల బుధవారం గోల్నాక అన్నపూర్ణ నగర్ హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ 31 వ వార్షికోత్సవం సందర్భంగా హైటెక్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై.. ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. చర్చ్ ఫాదర్, సేవకులకు ఆయన అభినందనలు తెలిపారు. మూడు దశాబ్దాలుగా అందిస్తున్న చర్చి సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రిస్టియన్ సమాజం బీఆర్ఎస్ పార్టీకి దగ్గరగా ఉందన్నారు. క్రిస్టియన్ల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. క్రిస్టియన్ల అభ్యున్నతికి ఎన్నో పథకాలను తీసుకువచ్చినట్లు వివరించారు. ప్రతి ఏటా దాదాపు 2.85 లక్షల కుటుంబాలకు క్రిస్మస్ కానుకలు, క్రిస్మస్ వేడుకల కోసం నియోజకవర్గానికి రూ.2 లక్షల నిధులు కేటాయించిదన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 411 చర్చిలకు గాను రూ. 32.63 కోట్లు కేటాయించారని తెలిపారు. విదేశాల్లో ఉన్నత చదువులు చదువాలనుకునే విద్యార్థులకు రూ. 20లక్షల ఓవర్సీస్ స్కాలర్ షిప్ లు అందజేస్తూ వారి ఉజ్వ భవిష్యత్ కు బాటలు వేస్తున్నారన్నారు. అలాగే 2 వేల మంది క్రిస్టియన్ మహిళలకు ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్ లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచితంగా కుట్టు మిషన్ యంత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే క్రైస్తవులకు 100 శాతం సబ్సిడీతో రూ. ఒక లక్ష ఆర్థిక సాయం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ కార్పోరేషన్ ఈనెల 31 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నెల 31 నుంచి ఆగస్టు 14 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. రాష్ట్రం నడిబొడ్డున హైదరాబాద్ లో క్రిస్టియన్లకు ఆత్మగౌరవ భవనం ఉండాలని తలంచిన కేసీఆర్ ఉప్పల్ భగాయత్ లో 2 ఎకరాలు స్థలం కేటాయించారని. అంతేకాకుండా ఈ స్థలంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం తొలుత రూ. 10 కోట్లు కేటాయించిందని వివరించారు. కేసీఆర్ చేస్తున్న సేవలు గుర్తుంచుకుని క్రిస్టియన్ సమాజం బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రిష్టియన్‌లు పాల్గొన్నారు


హాజరైన క్రిస్టియన్ సోదరులు



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 9:**
హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహించి డీజీపీగా పదోన్నతి పొందిన సీవీ ఆనంద్‌ను ఇయ్యాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మర్యాదపపూర్వకంగా కలిశారు. పూల బోకే ఇచ్చి కంగ్రాట్స్ చెప్పారు.


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 9:**
గోల్నాక అన్నపూర్ణనగర్‌లోని హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి 31వ వార్షికోత్సవ వేడుకలకు మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు దుర్గాప్రసాద్ రెడ్డి హాజరైయ్యారు. వీరిని చర్చ్ ప్రతినిధులు సన్మానించారు.


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 9:**
బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ బి.పద్మ వెంకట్ రెడ్డి ఇయ్యాల డివిజన్ లోని ఎరుకలబస్తీలో పర్యటించారు. మంచినీటి సరఫరాలో సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ వెంట గ్రేటర్ బీజేపీ మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.



## విప్లవ ఉద్యమ వీరుడు గద్దర్

### - సంతాప సభలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 9:** విప్లవ ఉద్యమ వీరుడు గద్దర్ అని పలువురు వక్తలు అన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ శ్రీ త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో చిక్కడపల్లి గానసభలోని కళా లలిత కళావేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి పాల్గొని గద్దర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇనాక్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే తన పాటల ద్వారా చైతన్యాన్ని నింపాడని పేర్కొన్నారు. గద్దర్ మరణం సమాజానికి తీరని లోటన్నారు. తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి గద్దర్ తన పాటలతో చైతన్య పరిచారని తెలిపారు. గద్దర్ మరణం యావత్ ప్రపంచానికి తీరని లోటన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ.. పాటకు కదిలించి తత్వం ఉందన్నారు. గద్దర్ భౌతికంగా లేకపోయినా పాట రూపంలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బేవరేజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఇల్లు కట్టుకుంటే రూ.3 లక్షలు..లాస్ట్ డేట్ రేపేనా?

### - ప్రభుత్వం కీలక అప్డేట్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 9:** తెలంగాణలో ఇల్లులేని పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద ప్రభుత్వం రూ. 3 లక్షలు ఆర్థిక సాయం చేస్తుంది. సొంత జాగా ఉండి ఇల్లు కట్టాలనుకునేవారికి ఈ సాయాన్ని అందించనుంది. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. రెండ్రోజుల క్రితం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్ శాంతి కుమారి ప్రక్రియను మ్మొదలు పెట్టా లని సూచించింది. ఈనెల 10 లోపు అప్లికేషన్స్ తీసుకోవాలని డెడ్‌లైన్ విధించింది. అర్హులైన వారు దరఖాస్తు ఫారంతో పాటు ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ పేపర్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, ఆహార భద్రతా కార్డు, బ్యాంకు అకౌంట్ జీరాక్స్ కాఫీలు జత చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎమ్మార్వో, మున్సిపల్, కలెక్టర్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని సీఎస్ సోమవారం ఆదేశించారు. ఇప్పటికే వచ్చిన అప్లికేషన్లతో పాటు ఈ నెల 10 వరకు వచ్చే దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను ఆగస్టు 20లోగా పూర్తి చేయాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రితో ఆమోదం పొందిన లబ్ధిదారులకు 25వ తేదీ నాటికి పథకం మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే ప్రభుత్వ నిర్ణయంతో ఆశావాహులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కరోజే గడువు ఉండటంతో మీ సేవా కేంద్రాలకు, ఎమ్మార్వో కార్యాలయాలకు పరుగులు తీసుకున్నారు. గడువుపై విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వం తరపున కీలక ప్రకటన చేశారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని దరఖాస్తుల విషయంలో ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. ప్రస్తుతం మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు పూర్తయితే.. రెండో దశలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దశలవారీగా




ఇంటి నిర్మాణాల కోసమే ఈ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామ కంఠంలో ఉన్న పాత ఇల్లు స్థలాలకు రిజిస్ట్రేషన్ పేపర్లు ఉండవన్న మంత్రి.. ఇంటి నంబర్ ఉన్నా, ఖాళీ స్థలం ఉన్నా సరే అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దీనికి గడువు అయిపోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అప్లికేషన్లను తమ ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టర్‌కు నేరుగా పంపించవచ్చునని చెప్పారు. మొదటి దశ 3 వేల ఇళ్ల నిర్మాణం పూర్తైన తర్వాత.. రెండో దశలో ఇచ్చే గృహలక్ష్మి కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి వెల్లడించారు.

## దేశం మెచ్చే గాయకులుగా ఎదగాలి

### జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమార స్వామి

**ఇయ్యాల్టి న్యూస్, త్యాగరాయ గానసభ, ఆగస్టు 9:** భారతీయ సంగీతానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని ఎంతో మంది అద్భుతమైన గాయకులు మన దేశంలో ఉన్నారని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమార స్వామి అన్నారు. మహి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి చిక్కడపల్లి



శ్రీ త్యాగరాయ గానసభలోని తల వెంకట దీక్షితులు కళావేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుండ్ర కుమార స్వామి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది అద్భుతమైన కళాకారులు ఉన్నారని వారిని ప్రోత్సహించాలని సూచించారు. సంగీతం మానసిక ఉల్లాసంతో పాటు సర్వ రోగాలను నయం చేయవచ్చని తెలిపారు.

సభకు ముందు ప్రముఖ గాయని మహేశ్వరి నిర్వహణలో గాయని గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఘంటాడి కృష్ణ పాల్గొన్నారు.

## అర్వింద్ ఎక్కడ పోటీచేసినా ప్రజలు ఓడిస్తారు : మంత్రి కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 9:** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పర్యటించిన ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సంక్రాంతికి గంగిరెద్దులు వచ్చినట్లు కొంతమంది నాయకులు ఎలక్షన్స్ రాగానే గ్రామాల్లోకి వస్తారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కొంతమంది ఆగమగమవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు మంత్రి కేటీఆర్. బీజేపీ, కాంగ్రెస్ లో ఏది చేసినా ఢిల్లీకి వెళ్లాలని, చివరకు వాష్ రూమ్ కు వెళ్లాలన్నా ఢిల్లీకే వెళ్లాలంటూ సెటైర్లు వేశారు మంత్రి కేటీఆర్. ఈ గబ్బుగాళ్లు నలుగురు ఒక దగ్గర కూర్చోలేరు గానీ.. కేసీఆర్ ను ఓడగొట్టి.. పీకి పందిరేస్తామంటూ లొల్లి పెడుతున్నారని అన్నారు. ఢిల్లీ బానిసలైన కాంగ్రెస్, బీజేపీ వాళ్లకు తెలంగాణ ఆత్మగౌరవానికి జరుగుతున్న పోటీ రాబోయే ఎన్నికలు అని అన్నారు. పౌరుషం ఉన్న ప్రజలు తెలంగాణపై వాలే గద్దలను ఒక్కొక్కటిగా తరిమికొట్టాలని చెప్పారు. నిజామాబాద్ బీజేపీ ఎంపీ అర్వింద్ పై తీవ్ర విమర్శలు చేశారు మంత్రి కేటీఆర్. 70 ఏళ్లు ఉన్న కేసీఆర్ ను కొంతమంది నాయకులు (రేవంత్, అర్వింద్) ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఇకనైనా పద్ధతిగా మాట్లాడడం నేర్చుకోవాలన్నారు. ఇప్పటికే నిజామాబాద్ ప్రజలు డిసైడ్ అయ్యారని, వచ్చే ఎన్నికల్లో ఎంపీ అర్వింద్ ఎక్కడ నుంచి పోటీ చేసినా ఆయన డిపాజిట్ గల్లంతు చేయడం ఖాయమని చెప్పారు. ఎంపీ అర్వింద్ .. నిత్యం కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే మాటలు తప్ప ఒక్కటైనా మంచి పనులు చేశారా..? అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి నిధులు తీసుకురాలేకనే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలకు రాలేదని విరుచుకుపడ్డారు మంత్రి కేటీఆర్.

https://epaper.eyyaltynews.com/

జనరల్ న్యూస్

బుధవారం 09, ఆగస్టు 2023



## దేశంలో తెలంగాణ భాగమే కదా.. ఎందుకీ వివక్ష?

# కేంద్రంపై ఎంపీ నామా నాగేశ్వర్ రావు ఫైర్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , ఆగస్టు 9:** కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి సాధిస్తోంది అని బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై రెండో రోజు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. విభజన చట్టం హామీలను నెరవేర్చాలని 9 ఏండ్లుగా కేంద్రాన్ని కోరుతున్నాం. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని ఎన్నోసార్లు అడిగాం. కోచ్ ఫ్యాక్టరీలను గుజరాత్, మహారాష్ట్రకు ఇచ్చి మాకు రిపేర్ ఫ్యాక్టరీ ఇచ్చారు. తెలంగాణలో ట్రైబల్ యూనివర్సిటీ ఇవ్వాలని అడిగాం. నవోదయ విద్యాలయాల కోసం ఎన్నో సార్లు లేఖలు రాశాం. అయినప్పటికీ మెడికల్ కాలేజీలు, నవోదయ విద్యాలయాలు ఇవ్వట్లేదు. తెలంగాణ పట్ల మోదీ సర్కార్ వివక్ష చూపిస్తోంది. చిన్న రాష్ట్రాల పట్ల మోదీ సర్కార్ తీరు సరిగా లేదు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. తెలంగాణ కూడా దేశంలో భాగమే కదా? అని ఎంపీ నామా ప్రశ్నించారు.

# ఐటీ హబ్ అంటే కేవలం బిల్డింగ్ కాదు.. యువత ఆకాంక్షలకు ప్రతిబింబం : మంత్రి కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 9:** ఐటీ హబ్ అంటే కేవలం బిల్డింగ్ మాత్రమే కాదు.. స్థానిక యువత ఆశలకు, ఆకాంక్షలకు ప్రతిబింబం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. భవిష్యత్‌లో వారు హైదరాబాద్, అమెరికా వెళ్లాలంటే ఒక మెట్టు ఇక్కడ ఎక్కేందుకు ఐటీ హబ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐటీ టవర్, న్యాక్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు.ప్రభుత్వం నుంచి ప్రజలు కోరుకునేది అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అని కేటీఆర్ తెలిపారు. రూ. 50 కోట్లతో ఐటీ హబ్ నిర్మించాం. ఇక్కడ డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా చదివిన 1400 మంది పిల్లలకు ఉద్యోగాలు కల్పించాం. భవిష్యత్‌లో ఉద్యోగాలు కావాలన్నా.. మీరే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నా నైపుణ్యం పెంచుకోవాలి. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. మన భవిష్యత్ భద్రంగా, తల్లిదండ్రులు గర్వపడేలా ఉండాలంటే.. ఇలాంటి సదుపాయాలను అందిపుచ్చుకోవాలని కేటీఆర్ సూచించారు.


టీ హబ్ పక్కనే ప్రత్యేకంగా రూ. 11 కోట్లతో న్యాక్ బిల్డింగ్‌తో పాటు హాస్టల్ వసతిని ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. దీన్ని కూడా డిప్లొమా, ఐటీఐ, టెన్త్ విద్యార్థులు వినియోగించుకోవాలి. ఈ సంస్థలన్నీ మీ కోసమే. రూ.7 కోట్లతో మున్సిపల్ కార్యాలయాన్ని అధునాతనంగా నిర్మించారు. బహుషా తెలంగాణలోనే బెస్ట్ మున్సిపాలిటీ కార్యాలయం ఇక్కడే ఉందని చెప్పొచ్చు. ట్యాంక్ బండ్ మాదిరిగానే రఘునాథ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అద్భుతంగా తీర్చిదిద్దారు. పాలిటెక్నిక్ కాలేజీలో కొత్త బ్లాక్‌ను



ప్రారంభించుకున్నాం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దుబ్బ ప్రాంతంలో మూడు వైకుంఠధామాలు 15 కోట్ల 50 లక్షలతో అద్భుతంగా నిర్మించారు. హైదరాబాద్‌లోని మహాప్రస్థానం కంటే ఈ వైకుంఠధామాలే బాగున్నాయని కేటీఆర్ తెలిపారు.

## భారీ నష్టాల్లోకి జారుకుని చివరకు లాభాల్లో ముగిసిన మార్కెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, ఆగస్టు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు లాభాల్లో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు ట్రేడింగ్ చివర్లో మళ్లీ పుంజుకుని చివరకు లాభాల్లో



ముగిశాయి. ఆర్బీఐ మానిటరీ పాలసీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇయ్యాల ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 149 పాయింట్లు లాభపడి 65,996కి చేరుకుంది. నిఫ్టీ 62 పాయింట్లు పుంజుకుని 19,633 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్: జేఎస్ డబ్ల్యూ స్టీల్ (2.68%), టాటా మోటార్స్ (2.57%), మహీంద్రా అండ్ మహీంద్రా (2.35%), టాటా స్టీల్ (1.74%), ఐటీసీ (1.36%). టాప్ లూజర్స్:బజాజ్ ఫైనాన్స్ (-0.87%), మారుతి (-0.87%), ఐసీఐసీఐ బ్యాంక్ (-0.81%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-0.52%), ఏసియన్ పెయింట్స్ (-0.47%).

## కేరళ పేరును మార్చండి..

### కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం..

**ఇయ్యాల్టి న్యూస్, కేరళ, ఆగస్టు 9:** కేరళ పేరును 'కేరళ పేరును 'కేరళం' గా మార్చాలనే తీర్మానాన్ని ఆ రాష్ట్ర అసెంబ్లీ ఇయ్యాల బుధవారం ఏక గ్రీవంగా ఆమోదించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానానికి సభలోని అన్ని పక్షాల నాయకులు ఏకగ్రీవంగా, ఎలాంటి సవరణలు లేకుండా ఆమోదం తెలిపారు. దీంతో రాష్ట్రం అధికారిక పేరును అన్ని భాషల్లో 'కేరళం'గా మార్చాలని సీఎం కేంద్రాన్ని కోరారు.ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెడుతూ.. రాష్ట్రం పేరును మార్చాలని ఎందుకు కోరుతున్నామో సీఎం వివరించారు. 'మలయాళంలో రాష్ట్రం పేరును 'కేరళం' అని పిలిచేవారు. కానీ, ఇతర భాషల్లో మాత్రం కేరళ అని పిలుస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటం కాలం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ బలంగా ఉంది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో మన రాష్ట్రం పేరును కేరళ అని రాసి ఉంది. అందువల్ల రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం దీన్ని 'కేరళం'గా సవరించి, రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ లో పేర్కొన్న అన్ని భాషల్లో 'కేరళం'గా పేరు మార్చడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాం' అని పినరయి విజయన్ వివరించారు.



### ఈ నెల 17 నుంచి ఎంసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్..


## మిగిలిపోయిన సీట్లు 19 వేలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 9:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో ఎంసెట్ కౌన్సెలింగ్ జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఎంసెట్ కౌన్సెలింగ్ తుది దశకు చేరుకుంది. బుధవారం కన్వీనర్ కోటా కింద తుదిదశ ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు జరగనుంది. మొత్తం 19 వేల సీట్లను వివిద బ్రాంచులకు కేటా యించాల్సి ఉంది. కన్వీనర్ కోటా కింద 82,666 ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో తొలి విడతలో 70,665 మందికి సీట్లు కేటాయించారు. తొలి విడత కౌన్సెలింగ్‌లో మిగిలిన 12,013 సీట్లతోపాటు రిపోర్టు చేయక పోవడం వల్ల మిగిలిపోయిన 18 వేల సీట్లతో కలిపి మొత్తం 30,013 సీట్లను రెండో విడతలో కేటాయించారు. ఐతే రెండో విడత కౌన్సెలింగ్‌లోనూ 12 వేల సీట్లు మిగిలిపోయాయి. రెండో విడతలో సీట్లు పొందినా 7 వేల మంది వరకూ విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరలేదు. దీంతో తుది విడత కౌన్సెలింగ్‌కు మొత్తం 19 వేల వరకూ సీట్లు ఖాళీగా ఉన్నాయి. తాజాగా జరిగిన తుది విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు10 నుంచి 12లోగా సంబంధిత కాలేజీల్లో స్వయంగా రిపోర్టు చేయాల్సి ఉంటుంది. లేదంటే సీటు రద్దవుతుంది. తుది విడతలో మిగిలిపోయిన సీట్లకు ఆగస్టు17 నుంచి ప్రత్యేక కౌన్సెలింగ్ జరగనుంది.



### ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది: అవిశ్వాస తీర్మానం సందర్భంగా అమిత్ షా


**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 9:** అవిశ్వాసానికి ప్రజల మద్దతు లేదని, మోదీ పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్ సభలో ఆయన మాట్లాడుతూ... తమ ప్రభుత్వం మైనార్టీలో లేదన్నారు. ప్రధాని మోదీ తీసుకున్న కొన్ని నిర్ణయాలు చారిత్రాత్మకమైనవన్నారు. ఆగస్ట్ 9న నాడు మహాత్మా గాంధీ క్విట్ ఇండియా అని పిలుపునిచ్చారని, ఇప్పుడు



ప్రధాని మోదీ క్విట్ I.N.D.I.A. అని పిలుపునిచ్చారన్నారు. ప్రజలకు మోదీ ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలకు, సభకు అవిశ్వాసం లేదన్నారు. అవిశ్వాస తీర్మానంతో ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 27 అవిశ్వాస తీర్మానాలు వచ్చాయన్నారు.అవిశ్వాస తీర్మానం ఒక రాజ్యాంగ ప్రక్రియ అని, దీనిపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ప్రజలకు అంతా తెలుసునని, వారు అన్నీ చూస్తున్నారన్నారు. అవిశ్వాసంతో కొన్నిసార్లు కూటముల బలం ఎంతో తెలుస్తుందన్నారు. పీవీ సర్కార్‌పై అవిశ్వాసం పెట్టినప్పుడు వారు గెలిచారని, కానీ ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు జైలుకెళ్లారని గుర్తు చేశారు. డబ్బులిచ్చి అవిశ్వాసం గెలిచారని ఆరోపణలు వచ్చాయన్నారు. వాజపేయి సర్కార్‌పై అవిశ్వాసం పెట్టినప్పుడు మేం నిజాయతీగా వ్యవహరించామని, అందుకే ఒక్క ఓటుతో తమ ప్రభుత్వం కూలిపోయిందన్నారు. తాము కాంగ్రెస్‌లో గిమ్మిక్కులు చేయలేదన్నారు. ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందు ఉందన్నారు.

## జాబిలి చేరువకు చంద్రయాన్-3..?

**ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరికోట, ఆగస్టు 9:** చంద్రయాన్-3 అత్యంత కీలకమైన మరో ఆపరేషన్‌ను విజయ వంతంగా పూర్తిచేసుకుంది. చంద్రుని ఉపరితలానికి మరింత చేరువైంది. స్పేస్‌క్రాఫ్ట్ కక్ష్య విన్యాసాన్ని 174 కి.మీఐ1437కి.మీ.లకు తగ్గించినట్టు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో శాస్త్రవేత్తలు వరుసగా నిర్వహిస్తున్న ఆపరేషన్లు విజయవంతమవుతున్నాయి. చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించడానికి ముందు పలు ఆపరేషన్లను విజయంగా పూర్తి చేసుకుంది. ఆ తర్వాత చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించాక కూడా క్రమంగా కక్ష్యను తగ్గించుకుంటూ జాబిల్లిని సమీపిస్తోంది. ఈ



ఇయ్యాల ప్రకటించింది.చంద్రుడి కక్ష్యకు సమీపాన ఇంధనాన్ని మండించడం ద్వారా తాజా ఆపరేషన్‌ను పూర్తి చేశామని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

ఇస్రోలోని మిషన్ ఆపరేషన్స్ కాంప్లెక్స్ (MOZ) ఈ విన్యాసానాన్ని విజయవంతంగా పూర్తిచేసిందని వివరించారు. ఫలితంగా స్పేస్‌క్రాఫ్ట్ కక్ష్య తగ్గిందని తెలిపారు. ఇక తదుపరి ఆపరేషన్‌ను ఆగస్టు 14, 2023న భారత కాలమానం ప్రకారం.. 11:30 నుంచి 12:30 మధ్య నిర్వహించనున్నట్టు ఇస్రో శాస్త్రవేత్తలు వివరించారు. ఈ ఆపరేషన్‌లో స్పేస్‌క్రాఫ్ట్ చంద్రుడి ఉపరితలానికి మరింత చేరువవుతుందని వెల్లడించారు.చంద్రయాన్-3 మిషన్‌కు సంబంధించి నేపథ్యంలో కళ్లన్నీ ఆగస్టు 23నే ఉన్నాయి. ఎందుకంటే మిషన్ అంతిమ లక్ష్యమైన 'చంద్రుడి దక్షణ ధృవంపై ల్యాండింగ్' ఘట్ట ఆగస్టు 23న సాయంత్రం 5:47 గంటలకు జరగనుంది. ఈ ఘట్టం విజయవంతమైతే చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగవ దేశంగా భారత్ నిలుస్తుంది. అంతకుముందు అమెరికా, పూర్వ సోవియెట్ యూనియన్, చైనా ఈ జాబితాలో ఉన్నాయి. ఇస్రో సాధించబోయే ఈ మైలురాయి అంతరిక్ష అన్వేషణల్లో భారత్ ఎదుగుదలను చాటిచెప్పడమే కాకుండా చంద్రుడిని మరింతగా అవగతం చేసుకోవడానికి ఆస్కారముంటుందనే అంచనాలున్నాయి.

## ఈ నెల14 నుంచి ఫ్రీగా గాంధీ సిన్మా : మంత్రి తలసాని

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 9:** ఈ నెల 14 నుంచి 24 వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని



థియేటర్లలో ఉచితంగా గాంధీ చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఇయ్యాల బుధవారం సచివాలయంలోని తన చాంబర్లో చిత్ర ప్రదర్శనకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగానే విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తిని చాటే విధంగా రాష్ట్రంలోని 582 స్క్రీన్‌లలో గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నట్లు చెప్పారు. విద్యార్థులను థియేటర్ల వద్దకు ఉచితంగా తీసుకొచ్చి, క్షేమంగా వారి గమ్య స్థానాలకు తీసుకెళ్లే విధంగా థియేటర్ల నిర్వహకులు, విద్యాశాఖ, రవాణా శాఖ తదితర శాఖలకు చెందిన అధికారులతో సమన్వయం చేసుకొంటూ ఏర్పాట్లు పర్యవేక్షించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో కూడా గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించగా లక్షలాది మంది విద్యార్థులు వీక్షించారని తెలిపారు.




## భార్యల సహకారంతోనే... భర్తల విజయాలు :జస్టిస్ నాగ మారుతి శర్మ

**ఇయ్యాల్టి న్యూస్, త్యాగరాయ గానసభ, ఆగస్టు 9:** మనిషి జీవితంలో సాధించే విజయాలకు భార్యాభర్తల పరస్పర సహకారం ఎంతో అవసరమని సీబీఐ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమరుతీ శర్మ అన్నారు. ఆరాధన కల్చరల్ అసోసియేషన్ 28వ వార్షకోత్సవం సందర్భంగా 'విజయంలో భార్యా భర్తల భాగస్వామ్యం' పేరిట దంపతు లకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ సభలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ నాగ మారుతి శర్మ పాల్గొని దంపతులకు పురస్కారాలతో పాటు రసమయి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎంకే రాముకు (వైకే.స్మారక పురస్కారం), కృష్ణ వర్మకు (జువ్వాడి రామా రావు స్మారక పురస్కారం), రామరాజు లక్ష్మి శ్రీనివాస్ కు సంగీత పురస్కారం) , ప్రముఖ సామాజికవేత్త కుసుమ భోగరాజుకు (సేవా పురస్కారం) ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రతి మనిషి విజయం భార్య సహకారం ఉంటుందన్నారు. గత 28 సంవత్సరాలుగా ఆరాధన సంస్థ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. దిగ్విజయంగా ముందుకు సాగడం సంతోషదాయకమన్నారు. కళా పోషకుడు జి. హనుమంతరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బాసర సరస్వతి దేవస్థానం అర్చకులు ప్రవీణ్ పథక్ స్వప్న, లయన్ చిల్ల రాజశేఖర్ రెడ్డి, యువ కళా వాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మి నారాయణ, డాక్టర్ దామరాజు శ్రీనివాస్ ఉమర్ ఖాన్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకం కృష్ణయ్య పాల్గొన్నారు. సభకు ముందు లక్ష్మి శ్రీనివాస్ వీణా వాదనం, అనిశ్రిత రెడ్డి నాట్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి

## తిన్నరేవును, చేసిన సేవను మరువొద్దు.. - మంత్రి హరీశ్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, సిద్ధి పేట. ఆగస్టు 9:** ఒకప్పుడు చుక్క నీరు లేని సిద్దిపేట ప్రాంతాన్ని రిజర్వాయర్ల ఖిల్లాగా మార్చుకున్నం. నాలుగేళ్లుగా బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల కోసం ప్రయత్నిస్తున్నాం. మెడికల్, వెటర్నరీ, అగ్రికల్చర్ ఇనిస్టిట్యూట్స్ సిద్దిపేటకు తెచ్చుకున్నాం. సెప్టెంబర్ 13న బి ఫార్మసీ కళాశాల ప్రారంభించుకుంటాం. అన్ని రకాల చదువులు, ఆలయాలు, రిజర్వాయర్లకు ఖిల్లా అయిన సిద్దిపేటను చదువులకు సైతం నిలయంగా



మార్చుకున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇయ్యాల బుధవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాలలో రూ. 48 కోట్లతో చేపట్టిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. తెలంగాణ వచ్చాక నేడు 80 రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో తెలంగాణ రాక ముందు 682 మాత్రమే ఉన్న రెసిడెన్షియల్ స్కూల్స్ నేడు 1012 స్కూల్స్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.గత ప్రభుత్వాలు ఒక్కటంటే ఒక్క డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించాలి. సద్దితిన్న రేవు తలవాలి. చదువుకుంటున్న విద్యార్థులు మీ పేరెంట్స్‌కు తెలపాలని సూచించారు. 2014 కు ముందు రెసిడెన్షియల్ విద్యపై పెట్టిన ఖర్చు రూ.970 కోట్లు, నేడు రూ.4000 కోట్లు ఖర్చు పెడుతున్నామని స్పష్టం చేశారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



## దవాఖాన ల యూరిన్ బ్యాగ్ స్థానంలో...

# స్ప్రైట్ బాటిల్..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 9:** అవసరమైన పరికరాలు, మందులు లేకపోవడంతో ఓ ఆసుపత్రి సిబ్బంది యూరిన్ బ్యాగ్‌కు బదులుగా స్ప్రైట్ బాటిల్‌ను అమర్చిన అమానవీయ ఘటన చోటుచేసుకుంది. బీహార్‌లోని ఓ ఆస్పత్రిలో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకుంది. ప్రాణాలను రక్షించే మందులు, వైద్య పరికరాలు లేకపోవడంతో బీహార్‌లోని ఓ ఆసుపత్రి సిబ్బంది ఇన్‌పేషెంట్‌కు యూరిన్ బ్యాగ్ పెట్టడానికి బదులుగా స్ప్రైట్ బాటిల్‌ను ఉపయోగించారు. సోమవారం రాత్రి ఈ ఘటన జరగ్గా, అపస్మారక స్థితిలో ఉన్న రోగిని జమున జిల్లా ఆసుపత్రికి తరలించారు. రోగిని పరీక్షించిన వైద్యుడు రోగికి యూరిన్ బ్యాగ్ బిగించాలని నర్సుకు సూచించారు. ఇన్సులిన్ ఇంజక్షన్ ఇచ్చి గ్యాస్ పైప్ తగిలించి స్పృహలోకి వచ్చేలా ప్రయత్నించాడు. అయితే ఆసుపత్రిలో అవసరమైన పరికరాలు,



మందులు లేకపోవడంతో పేషెంట్ కు యూరిన్ బ్యాగ్ ఏర్పాటుకు బదులుగా.. స్ప్రైట్ బాటిల్ తగిలించి నిర్లక్ష్యం ప్రదర్శించారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## తండ్రి బీరు తాగుతుండగా.. ?
## విమానాన్ని నడిపిన 11 ఏండ్ల కొడుకు ....?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 9:**
బ్రెజిల్‌లో తండ్రీకొడుకులు విమానాన్ని నడుపుతున్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది. అయితే తండ్రి బీరు తాగుతుండగా.. 11 ఏళ్ల కొడుకు ఆ విమానాన్ని నడుపుతున్న వీడియో ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. నిజానికి ఆ తండ్రీకొడుకులు విమానం ప్రమాదంలో మరణించారు. కానీ ఆ ఇద్దరికి చెందిన ఓ వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది.జూలై 29వ తేదీన జరిగిన ప్రమాదంలో.. 42 ఏళ్ల గేరన్ మాయా, అతని కుమారుడు ఫ్రాన్సిస్‌కో మాయా ప్రాణాలు కోల్పోయారు. అడవిలో ఆ విమానం కూలింది. అయితే ప్రస్తుతం వైరల్ అవుతున్న వీడియో ఆ ఘటన జరగడానికి కొన్ని క్షణాల ముందు జరిగిందా లేదా గతంలో తీసిన వీడియోనా అన్న విషయం తేలలేదు. మాయా బీరు తాగుతున్న సమయంలో.. అతని కొడుకు విమాన కంట్రోలింగ్‌ను తన ఆధీనంలోకి తీసుకున్నాడు. విమానాన్ని ఎలా నడపాలో కూడా తన కుమారుడికి ఆ తండ్రి నేర్పుతున్నట్లు వీడియోలో ఉంది. ప్లేన్ కంట్రోలింగ్ గురించి తాగుతూ వివరించాడు.

## ధన్యవాదాలు తెలుపుతూ
## రాహుల్‌కు కేజ్రీవాల్ లేఖ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 9:** ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు వ్యతిరేకంగా పార్ల మెంటులో ఆప్‌కు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కూడా లెటర్ రాశారు.



బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసినందుకు ఢిల్లీలోని 2 కోట్ల ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు.పార్లమెంటుకు బయట, లోపల ఢిల్లీ ప్రజల హక్కులను కాపాడేందుకు మీరు చేసిన ప్రయత్నం చాలా గొప్పదని... మన రాజ్యాంగ సూత్రాల పట్ల మీకున్న అచంచలమైన విధేయత దశాబ్దాల పాటు గుర్తుండిపోతుందని అన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి మీ మద్దతు కోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు.

## ఎంఐఎం చేతిలో
## కారు స్టీరింగ్ : తరుణ్ చుగ్

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , ఆగస్టు 9:** ఢిల్లీ ఎంఐఎం చేతిలో కారు స్టీరింగ్ ఉందన్నారు తెలంగాణ రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్ చార్జ్ తరుణ్ చుగ్. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి పాలన కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని (రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం) కేసీఆర్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కుటుంబపాలన నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడేది కేవలం బీజేపీ మాత్రమే అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కేసీఆర్‌కు బీ టీమ్ అన్నారు. తెలంగాణ ప్రజలకు నమ్మక ద్రోహం



చేసిన ఘనత కేసీఆర్ దే అన్నారు. రెండు సార్లు తెలంగాణ ప్రజలు కేసీఆర్ కు అధికారం ఇస్తే.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

ఎల్బీనగర్ నియోజకవర్గంలో పర్యటించిన తరుణ్ చుగ్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశంలోని గ్రామ గ్రామాన స్వతంత్ర సమరయోధులు, దేశంకోసం ప్రాణాలర్పించిన వీర జవానుల విగ్రహాలను ప్రతిష్టిస్తామని తరుణ్ చుగ్ హామీ ఇచ్చారు. మేరీ మిట్టీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం నుంచి బీజేపీ కార్యకర్తల ద్వారా పిడికెడు మట్టిని సేకరించి.. ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద అమృత్ వన్ నిర్మిస్తామన్నారు. హైదరాబాద్ మెట్రో నగరాలకు కేంద్రం నిధులు ఇస్తే తెలంగాణ రాష్ట్రం వాటిని పక్కదారి పట్టిస్తోందన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

# రైలులో దారుణం..

### చంటిబిడ్డను పడేస్తామని మహిళ బెదిరించి.. ఆపై..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 9: కదులుతున్న రైలులో దారుణం జరిగింది. పసి పిల్లాడితో ప్రయాణిస్తున్న ఓ మహిళపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. వారికి సహకరించకపోతే చంటి బిడ్డను రైలు నుంచి బయటికి విసిరేస్తామని బెదిరించారు. దీంతో ఆ మహిళ చేసేదేమీ లేక వారికి లొంగిపోయింది. ఈ ఘటన తర్వాత రైలు దిగిన బాధితురాలు.. రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఇద్దరు నిందితుల్ని అరెస్ట్ చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరు పరచగా.. కోర్టు రిమాండ్ విధించింది. చంటిబిడ్డతో కలిసి రైలులో ప్రయాణిస్తున్న ఓ మహిళపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డ ఘటనపై పోలీసులు సత్వరం స్పందించారు. ఫిర్యాదు అందిన రెండు గంటల వ్యవధిలోనే ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి కోర్టు ముందు ఉంచారు. దీంతో విచారణ జరిపిన కోర్టు.. నిందితులకు రిమాండ్ విధించి జైలులో ఉంచాలని ఆదేశించింది. రైలు బోగీలో ప్రయాణికులు అందరూ దిగిపోగా.. ఇద్దరు యువకులు, పసి పిల్లాడితో ఉన్న మహిళ మాత్రమే మిగిలారు. దీంతో ఇదే అదనుగా భావించిన నిందితులు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్‌లో చోటు చేసుకుంది.అస్సాంలోని గౌహతి నుంచి పశ్చిమ బెంగాల్‌లోని అలీపూర్‌ద్వార్ వరకు ప్రయాణించే సిఫాంగ్ ఎక్స్‌ప్రెస్‌లో శనివారం రాత్రి ఈ అత్యంతం అమానవీయ ఘటన



జరిగింది. ఈ ఘటనలో బాధితురాలైన మహిళ తన కొడుకుతో సహా అస్సాం గౌహతిలో శనివారం మధ్యాహ్నం రైలులోని అన్ రిజర్వ్‌డ్ బోగీలో ఎక్కింది. ఆమె అలీపూర్‌ద్వార్‌కు వెళ్లాల్సి ఉండగా.. ఆ సిఫాంగ్ ఎక్స్‌ప్రెస్.. ఫకీరాగ్రామ్ స్టేషన్‌కు చేరుకోగానే ఆ బోగీలో ఉన్న ప్రయాణికులందరూ కిందికి దిగిపోయారు. అనంతరం ఆ బోగీలో ఆ మహిళ, తన కొడుకుతోపాటు మరో ఇద్దరు యువకులు మాత్రమే ఉన్నారు. అయితే ఆ ఇద్దరు యువకులను చూసిన మహిళ అంతటి దారుణానికి ఒడిగడతారని భావించలేదు.అస్సాంకు చెందిన 25 ఏళ్ల అబ్బు, 26 ఏళ్ల మొయినుల్ హక్.. ఆ మహిళను చూసి రేప్ చేయాలని భావించారు. వెంటనే వారిలో ఒకరు మహిళ చేతులో ఉన్న చిన్నారిని లాక్కున్నారు. అనంతరం మరో యువకుడు ఆమెపై బలవంతంగా అత్యాచారం చేశాడు. తమకు సహకరించపోతే చంటి బిడ్డను రైలు నుంచి బయటికి పడేస్తామని హెచ్చరించారు. అనంతరం బాధిత మహిళను కట్టేసి, కొట్టి.. ఒకరి తర్వాత ఒకరు అఘాయిత్యానికి ఒడిగట్టారు.
అయితే రైలు అలీపూర్‌ద్వార్ జంక్షన్ స్టేషన్‌కు చేరుకున్న తర్వాత రైలు నుంచి దిగిన బాధితురాలు.. అక్కడ ఉన్న గవర్నమెంట్ రైల్వే పోలీస్ జీఆర్పీ సిబ్బందిని ఆశ్రయించింది. రైలులో తన బిడ్డను బయటికి పడేస్తామని బెదిరించి.. అత్యాచారం చేసినట్లు చెప్పింది. దీంతో కేసు నమోదు చేసుకున్న జీఆర్పీ సిబ్బంది.. నిందితుల కోసం గాలింపు చేపట్టారు. బాధితురాలు ఫిర్యాదు చేసిన 2 గంటల్లోనే ఇద్దరు నిందితులు అబ్బు, మెయినుల్ హక్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం స్థానిక కోర్టులో హాజరు పరచగా.. జడ్జి 5 రోజుల పాటు రిమాండ్ విధించారు. కోర్టు ఆదేశాలతో తర్వాత వారిద్దరినీ జైలుకు తరలించారు.

# పార్లమెంట్‌లో రాహుల్ ఫ్లయింగ్ కిస్ అలజడి..
# స్పీకర్‌కు 21 మంది మహిళా ఎంపీల ఫిర్యాదు..

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 9: అనర్హత వేటు నుంచి తప్పించుకుని ఏదోలా లోక్‌సభలో అడుగుపెట్టిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీను అనూహ్యంగా ఓ వివాదం చుట్టుముట్టింది. ఆయన గాల్లోకి వదిలిన ఓ ఫ్లైయింగ్ కిస్ ఇప్పుడు పార్లమెంట్‌లో అలజడికి దారితీసింది. ఆ కిస్ తనవైపు తిరిగే ఇచ్చారన్నది ఎంపీ స్మృతి ఇరానీ చెబుతున్న



మాట. ఏకంగా మహిళా ఎంపీలంతా కలిసి స్పీకర్‌కి ఫిర్యాదు చేశారు. రాహుల్‌పై చర్యలకు డిమాండ్ చేస్తున్నారు.. స్మృతి ఇరానీ వైపు చూసి రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని, అతనిపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు 21 మంది బీజేపీ మహిళా ఎంపీలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్‌గాంధీ సభలో మాట్లాడుతూ అసభ్యంగా ప్రవర్తించారని.. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ వైపు చూస్తూ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని.. చర్యలు తీసుకోవాలంటూ స్పీకర్ ఓం బిర్లాను కోరారు. సభలో ప్రసంగాన్ని ముగించుకొని వెళ్తున్న రాహుల్‌గాంధీ మహిళా ఎంపీల వైపు చూస్తూ ఫ్లయింగ్ కిస్ ఇవ్వడం దారుణమన్నారు స్మృతి ఇరానీ. ఇది ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింభిస్తుందన్నారు. గాంధీ కుటుంబంలోని వ్యక్తులే ఇలా ప్రవర్తిస్తారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు స్మృతి ఇరానీ. రాహుల్ ప్రవర్తన రోడ్డు మీద పోకిరీల లాగా ఉందంటూ ఫైర్ అయ్యారు. పార్లమెంట్‌లో ఇంతటి స్త్రీ ద్వేషాన్ని ఎన్నడూ చూడలేదని స్మృతి ఇరానీ పేర్కొన్నారు. ప్రజల సభ %--% స్త్రీల గౌరవాన్ని కాపాడటానికి చట్టాలు చేసే సభలో ఇలా ప్రవర్తించడం ఏంటంటూ విమర్శించారు.
రాహుల్ గాంధీ ప్రసంగానికి ప్రతిస్పందిస్తూ, మణిపూర్‌లో ప్రభుత్వం "భారత మాతను (భారతదేశం)" చంపిందని కాంగ్రెస్ ఎంపీ చేసిన ఆరోపణలపై ఇరానీ ఆగ్రహం వ్యక్తంచేశారు.. ఎవరైనా ఇలాంటి ప్రకటన చేయడం ఇదే తొలిసారి అని ఆమె అన్నారు. భారతదేశ హత్య గురించి ఎవరైనా మాట్లాడటం ఇదే తొలిసారి.. కానీ, కాంగ్రెస్ నేతలు బల్లాలపై కొడుతూ కనిపించారని పేర్కొన్నారు.ఈ క్రమంలో బీజేపీ సోషల్ మీడియా వింగ్ చీఫ్ అమిత్ మాల్వియా.. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ ఫ్లయింగ్ కిస్ చేశారంటూ ఓ వీడియోను ట్విట్టర్ లో షేర్ చేశారు.పార్లమెంట్‌లో ఇలాంటి ఘటన ఎప్పుడు జరగలేదన్నారు కేంద్రమంత్రి శోభా కరంద్లజే . పార్లమెంట్‌లో ఎంపీగా ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించిన ఘటన తొలిసారి జరిగిందన్నారు.
కాగా.. బుధవారం లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై రెండో రోజు చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్ సభలో మాట్లాడారు. బీజేపీ పాలిత కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన రాహుల్.. "మణిపూర్ రెండుగా చీలిపోయింది. ప్రభుత్వ రాజకీయాలు ఆ రాష్ట్రంలో భారతదేశాన్ని హత్య చేశాయి. మీరు భారత మాతకు రక్షకులు కాదు, హంతకులు" అంటూ విమర్శించారు. జాతి వాణిని వినడానికి, మనం అహంకారం, ద్వేషాన్ని విడిచిపెట్టాలి.. అంటూ సూచించారు.



## కూతురుతో ఓపెన్‌హైమర్ మూవీకి వెళ్లిన.. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 9:** కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో , సోఫీ గ్రెగోయ్‌రీ ట్రుడో దంపతులు విడిపోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తమ 18 ఏండ్ల వైవాహిక బంధానికి వీడ్కోలు పలుకుతున్నట్లు చెప్పారు. పలుమార్లు చర్చించుకున్న తర్వాతే తాము విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించారు. ఇక వైవాహిక బంధానికి వీడ్కోలు పలికిన అనంతరం ట్రుడో తన పిల్లలతో ఎక్కువ సమయం గడుపుతున్నాడు. తాజాగా జస్టిన్ ట్రుడో ఓపెన్‌హైమర్‌కి మూవీకి తన కూతురుతో కలిసి వెళ్ళాడు.ఈ విషయాన్ని ట్రూడో సోషల్ మీడియాలో వెల్లడిస్తూ.. ఓపెన్‌హైమర్ మూవీకి ఎల్లాతో వచ్చాను. వైవాహిక బంధానికి వీడ్కోలు పలికిన అనంతరం కుటుంబ విషయాలను బ్యాలెన్స్ చేస్తున్న అంటూ రాసుకోచ్చారు. కాగా గత సోమవారం తన కొడుకు జేవియర్ తో కలిసి ట్రుడో బార్బీ సినిమాకి వెళ్లిన విషయం తెలిసిందే. 2005, మే నెలలో జస్టిన్ ట్రుడో, సోఫీ గ్రెగోయ్‌రీ వివాహం చేసుకున్నారు. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం విడిపోతున్నప్పటికీ వారి సంరక్షణను తామిద్దరం కలిసే చూసుంటామని ట్రుడో దంపతులు వెల్లడించారు. ఎప్పటిలాగానే తమ మధ్య ప్రేమ, పరస్పర గౌరవం ఉంటాయని తెలిపారు.



## లగ్జరీ ఇంటిని అమ్మేసిన
## ముకేశ్ అంబానీ..! ఎన్ని కోట్లకంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 9:** భారత దిగ్గజ పారిశ్రామిక వేత్త, ఆసియాలోనే అత్యంత సంపన్నుడుగా పేరుగాంచిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ గురించి ఒక వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది. తనకు చెందిన ఓ లగ్జరీ ఇంటికి ముకేశ్ విక్రయించారన్నది ఆ వార్త సారాంశం. అంబానీకి ప్రపంచవ్యాప్తంగా ఖరీదైన ఆస్తులు, విలాసవంతమైన ఇల్లు ఉన్న విషయం తెలిసిందే. తాజాగా తనకున్న లగ్జరీ ఇళ్లలో ఒకదాన్ని అంబానీ తాజాగా విక్రయించినట్లు సమాచారం. న్యూయార్క్ లోని మాన్‌హట్టన్ లో అంబానీకి ఓ విలాసవంతమైన ఇల్లు ఉంది. ఆ ఇంటిని తాజాగా విక్రయించినట్లు న్యూయార్క్ పోస్ట్ నివేదించింది. మాన్‌హట్టన్ వెస్ట్ విలేజ్‌లో గల ఓ అపార్ట్‌మెంట్‌లోని నాలుగో ఫ్లోర్ లో 2,406 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ లగ్జరీ ఇంటిని అంబానీ 9 మిలియన్ డాలర్లకు విక్రయించినట్లు పేర్కొంది. అంటే మన భారత కరెన్సీ ప్రకారం.. రూ.74.5 కోట్లన్న మాట. ఈ లగ్జరీ ఇల్లు ప్రముఖ హడ్సన్ నదీ తీరాన ఉంది. ఇందులో రెండు బెడ్‌రూమ్ లు ఉన్నాయి. నది చుట్టూ ప్రకృతి అందాలను చూసే విధంగా ఈ ఇంటిని అద్భుతంగా నిర్మించారు. లోపల కూడా అత్యాధునిక సౌకర్యాలతో దీని నిర్మాణం చేపట్టారు. ఈ ఇంటి ఇంటీరియర్ డిజైన్‌ను అత్యద్భుతంగా రూపొందించారు. పది అడుగుల ఎత్తులో సీలింగ్స్, హెరింగ్‌బోన్ హార్డ్‌వుడ్ ఫ్లోర్స్, బయటి శబ్దాలు లోపలికి వినిపించకుండా నిరోధించే కిటికీలు వంటి లేటెస్ట్ సౌకర్యాలు ఉన్నాయి.

### చనిపోయేముందు భర్తతో ప్రేమగా మాట్లాడి సూసైడ్..
# ఆ మరుసటి రోజే భర్త కూడా..!

**ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, ఆగస్టు 9:** ఒకరిపై ఒకరు మనసుపడ్డారు. నిండు నూరేళ్లు కలిసి జీవించాలని కలలు గన్నారు. ఇరువురి ఇళ్లల్లో పెళ్లికి అంగీకరించకపోయినా పట్టుబట్టి మరీ ఒప్పించారు. చివరికి అంగరంగ వైభవంగా వివాహం కూడా చేసుకున్నారు. ఆరు నెలలపాటు కాపురం తర్వాత ఏం జరిగిందో తెలియదు.. ఏ కష్టం వచ్చిందో తెలియదుగానీ ఇరువురూ ఒకరి తర్వాత ఒకరు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుని తనువు చాలించారు. మొదట భార్య ఆత్మహత్య చేసుకోగా.. ఆ విషయం తెలిసిన భర్త కూడా మరుసటి రోజు రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇరుకుటుంబాల్లో అంతులేని విషాదాన్ని నింపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం చిన్నపొలమడ గ్రామానికి చెందిన బాలపుల్లయ్య, ఓబుళమ్మ దంపతులు కుమారుడు మంజునాథ్‌కు (27). పుట్లూరు మండలం గరుగుచింతలపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు, లక్ష్మీదేవిల కుమార్తె రమాదేవి (24). మంజునాథ్, రమాదేవి ప్రేమించుకున్నారు. తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోయినా పట్టుబట్టి ఒప్పించారు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో బంధువుల సమక్షంలో వీరి వివాహం జరిగింది. కొత్త కాపురం పెట్టిన ఈ జంట సంతోషంగానే ఉండేవారు. మంజునాథ్ ప్రైవేటు ఉద్యోగం చేసేవాడు.ఎంతో అన్యోన్యంగా ఈ జంట ఉండేది. ఐతే ఏం జరిగిందో తెలియదు సోమవారం (ఆగస్టు 7) సాయంత్రం పట్టణంలోని చల్లవారిపల్లి గ్రామ సమీపంలో రైలు కిందపడి రమాదేవి మృతి చెందింది. ఆత్మహత్యకు ముందు భర్తతో ప్రేమగా మట్లాడి ఈ దారుణానికి పాల్పడింది. అల్లుడు మంజునాథ్ కుటుంబం వరకట్న వేధింపులతోనే తమ కుమార్తె ఆత్మహత్యకు



పాల్పడిందని రమాదేవి తల్లిదండ్రులు జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్య రమాదేవి మరణించిందన్న వార్త విన్న సోమవారం రాత్రి రెండుసార్లు రైలు కిందపడేందుకు మంజునాథ్ కూడా వెళ్లాడు. ఐతే కుటుంబ సభ్యులు అడ్డుపడి ఎలాగో ఇంటికి తీసుకొచ్చారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో అందరూ నిద్రలో ఉండగా మంజునాథ్ ఇంటి నుంచి బయటికి వచ్చాడు. ఆ తర్వాత తాడిపత్రి రైల్వేస్టేషన్ సమీపంలోకి వచ్చి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.దంపతులు ఇద్దరూ ఒకరి తరువాత ఒకరు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడటంతో ఇరువురి కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపించారు. దీంతో చిన్నపొలమడ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. జంట ఆత్మహత్యలకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



## పిచ్చెక్కించేశావ్ కదరా..! తమన్నా పాటకు బుడ్డోడి డ్యాన్స్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 9:** సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తున్న జైలర్ సినిమాలోని 'నువ్వు కావాలయ్యా' పాట కోసం తమన్నా భాటియా వేసిన స్టెప్పులు కుర్రకారును నిద్రపోనివ్వట్లేదు. అబ్బాయిల కంటే అమ్మాయిలే ఈ పాటను చూసి పిచ్చెక్కిపోతున్నారు. ఈ క్రమంలోనే మళ్లీ మళ్లీ ఈ పాటకు రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఓ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఆ వీడియోను చూస్తే పాటకు డ్యాన్స్ వేసిన తమన్నా భాటియా అయినా పడిపడి నవ్వుకోవాల్సిందే. అలాంటి వీడియో మరి అది. ఇంతకీ..



## కాలేజీని సందర్శించిన ప్రకాష్ రాజ్..
# గోమూత్రంతో శుద్ధిచేసిన స్టూడెంట్స్...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 9:** బహుభాషా నటుడు ప్రకాష్ రాజ్‌కు కర్ణాటకలో నిరసన సెగ తగిలింది. శివమొగ్గ జిల్లా భద్రావతిలో సర్ ఎంవీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజీలో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో ప్రకాష్ రాజ్ పాల్గొన్నారు. అయితే, కాలేజీలో




ప్రకాష్ రాజ్ సందర్శించిన ప్రదేశాన్ని కొంత మంది విద్యార్థులు శుద్ధి చేశారు. గోమూత్రం, నీళ్లు పోసి శుభ్రం చేసి తమ నిరసనను తెలియజేశారు. ప్రకాష్ రాజ్ 'తుక్డే గ్యాంగ్' అనుచరుడు అని నినాదాలు చేశారు. అయితే, కళాశాల విద్యార్థులను అనుమతించకుండా ఈ కార్యక్రమం నిర్వహించడమే వారి ఆగ్రహానికి కారణంగా తెలుస్తోంది.

భద్రావతికి చెందిన ఫెడరేషన్ ఆఫ్ ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో 'డైలాగ్ ఆన్ థియేటర్, సినిమా అండ్ సొసైటీ' అనే అంశంపై చర్చా కార్యక్రమాన్ని సర్ ఎంవీ కాలేజీలో నిర్వహించారు. ఇదొక ప్రైవేటు కార్యక్రమం అని.. దీన్ని కాలేజీలో ఎలా నిర్వహిస్తారని కొంత మంది విద్యార్థులు ఆందోళనకు దిగారు. పోలీసు బందోబస్తు మధ్య జరిగిన ఈ కార్యక్రమానికి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థులను లోపలికి వెళ్లనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు అడ్డుపెట్టారు. మరోవైపు, విద్యార్థుల నిరసనకు బీజేపీ నేతలు మద్దతు తెలిపారు. దీంతో పోలీసులకు, బీజేపీ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసులు కొంత మంది నేతలను అదుపులోకి తీసుకుని పరిస్థితిని చక్కదిద్దారు.చర్చా కార్యక్రమం పూర్తయ్యి ప్రకాష్ రాజ్ వెళ్లిపోయిన తరవాత కార్యక్రమం జరిగిన ఆడిటోరియం హాలును, ప్రకాష్ రాజ్ నడిచిన మార్గాన్ని విద్యార్థులు శుద్ధి చేశారు. గోమూత్రం, నీరు కలిపిన ద్రవంతో శుభ్రం చేశారు. విద్యార్థులు ఆడిటోరియం హాలును శుద్ధిచేస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, ఈ విద్యార్థులు ఏబీవీపీ విద్యార్థి సంఘానికి చెందినవారని అంటున్నారు. భారతీయ జనతా పార్టీకి, బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే ప్రకాష్ రాజ్‌ను ఎలాగైనా అడ్డుకోవాలని వారు ప్రయత్నించారట. కానీ, పోలీసులు అడ్డుకోవడంతో ప్రకాష్ రాజ్ వెళ్లిపోయిన తరవాత ఆ ప్రాంతాన్ని గోమూత్రంతో శుద్ధి చేశారు.

## చూసి మురాల్వె.....



## అందమైన చీరలో ప్రగ్యా జైస్వాల్.. కొప్పున మల్లెలు పెట్టి మురిపం....

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 9: గ్లామర్ పరంగా తిరుగులేని బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. ఇటీవల ప్రగ్యా జైస్వాల్ సోషల్ మీడియాలో అందాల ఆరబోత పెంచుతోంది.

### జాకెట్ వేసుకోకుండా ఈషా రెబ్బా చిలిపి పోజులు..
## ముద్దు పెడుతూ కిర్రాక్ లుక్.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 9: తెలుగు హీరోయిన్ ఈషా రెబ్బా.. ఇటీవల దయా వెబ్ సిరీస్‌తో ఆడియెన్స్ ముందుకొచ్చింది. ఇందులో అద్భుతమైన నటనతో మెప్పించింది. ఆమె నటనకు ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆడియెన్స్ కి థ్యాంక్స్ చెప్పింది ఈషా రెబ్బా. దయాని ఆదరిస్తున్న ఆడియెన్స్ కి, ఫ్యాన్స్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపింది. ముద్దులు పెడుతూ, లవ్ సింబల్స్ తో ప్రేమని పంచుకుంది. మీ ప్రేమకి ధన్యవాదాలు అని పేర్కొంది. అలివేలుని ఇష్టపడి, సపోర్ట్ చేస్తున్న అందరికి ప్రేమని పంచింది ఈషా రెబ్బా. ఈ సందర్భంగా ఆమె రెండు ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంది. ఇందులో ఆమె జాకెట్ లేకుండా కనిపించడం విశేషం. తన డస్కీ అందాలతో కనువిందు చేస్తుంది. పరువాల విందు వడ్డిస్తూ ఆకట్టుకుంటుంది. చిలిపి పోజులతో కేకపెట్టిస్తుంది. ప్రస్తుతం ఈషా రెబ్బా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## మీలోనూ ఇంత ఉందా.. చిరు చిలిపి చేష్టలపై ఆర్జీవీ కౌంటర్లు.. హైపర్ ఆది స్పీచ్‌కు హర్ట్ అయ్యాడా?





ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 9: భోళా శంకర్ ఈవెంట్‌లో చిరంజీవి చేసిన చిలిపి పనులు అన్నీ ఇన్నీ కావు. కీర్తి సురేష్ మీద చిరు చేసిన కామెంట్లు సైతం బాగానే వైరల్ అయ్యాయి. తెరపై చెల్లిగా నటించింది కానీ అది సినిమా వరకే అంటూ నాటీగా కామెంట్లు చేశాడు. రామ్ గోపాల్ వర్మ మెగా ఫ్యామిలీ మీద చేసే కామెంట్లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. చిరంజీవికి, వర్మకి ఎక్కడ చెడిందో తెలియదు గానీ.. ఆ డైరెక్టర్ మాత్రం ఎప్పుడూ మెగాస్టార్ మీద కన్నేసి ఉంచుతూనే ఉంటాడు. ఏదో ఒక విమర్శ చేస్తూనే ఉంటాడు. చిరుని డైరెక్ట్ చేసే ఛాన్స్ వర్మకి వచ్చింది. సినిమాను పట్టాలెక్కించాడు కూడా. కొంత షూట్ కూడా చేశారు. కానీ మధ్యలో బాలీవుడ్ సినిమాను డైరెక్ట్ చేసేందుకు వెళ్లడంతో చిరంజీవి ప్రాజెక్ట్ పక్కన పడిపోయింది. అలా చిరు, వర్మల సినిమా ఆగిపోయింది.వర్మకి నాటి కోపం ఇంకా ఉందో ఏమో తెలియదు గానీ.. చిరు మాత్రం ఆర్జీవీ వ్యాఖ్యలను పట్టించుకోడు. అయినా కూడా ఆర్జీవీ వదలడు. ఏదో ఒక కామెంట్ చేస్తూ మెగా ఫ్యామిలీని గిల్లే ప్రయత్నం చేస్తుంటాడు. మొన్న భోళా శంకర్ ఈవెంట్లో హైపర్ ఆది మాట్లాడిన మాటలు సినీ, పొలిటికల్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారి తీశాయి. మెగా ఫ్యామిలీ మీద విమర్శలు చేసే వారందరికీ గట్టిగా కౌంటర్లు వేశాడు.

వర్మ మీద కూడా సెటైర్లు వేశాడు. ఓ పెద్ద డైరక్టర్ ఉన్నాడు.. చిన్న పెగ్ వేస్తే చిరంజీవిని పెద్ద పెగ్ వేస్తే పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తుంటాడు.. ఆయనకు వాళ్లని విమర్శించే స్థాయి లేదంటూ ఇలా ఆర్జీవీ మీద పరోక్షంగా పేలిపోయాడు ఆది. అయితే ఆ స్పీచుకి ఆర్జీవీ ఏమైనా హర్ట్ అయ్యాడేమో తెలియడం లేదు. కానీ తాజాగా వర్మ వేసిన ట్వీట్ చిరు అభిమానులకు కోపం తెప్పించేలా ఉంది. కీర్తి సురేష్‌తో చిరు వేసిన చిలిపి చేష్టల వీడియోని షేర్ చేస్తూ ట్వీట్ వేశాడు ఆర్జీవీ.సోషల్ మీడియాలో చిరంజీవి, కీర్తి సురేష్ మీద దారుణమైన ట్రోలింగ్ జరుగుతోంది. ఈ ఇద్దరి వీడియోలను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. అలాంటి ఓ ట్రోలింగ్ వీడియోనే వర్మ షేర్ చేశాడు. దీంతో మెగా ఫ్యాన్స్ అందరూ కూడా వర్మను ఏకేస్తున్నారు. వర్మ ఇలాంటి ట్రోలింగ్‌ను పట్టించుకోడన్నది అందరికీ తెలిసిందే.



### బాయ్‌ఫ్రెండ్‌తో ఆ విషయంలో
## అస్సలు కాంప్రమైజ్ అవ్వను – శ్రుతిహాసన్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 9:** సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది అగ్ర కథానాయిక శృతిహాసన్. అభిమానులతో తరచుగా మాటామంతీ నిర్వహిస్తూ తన వ్యక్తిగత విషయాలను కూడా షేర్ చేస్తుంటుంది. తాజాగా ఈ భామ తన ప్రియుడు శంతను హజారికాతో కలిసి సోషల్‌మీడియాలో అభిమానులతో ముచ్చటించింది. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానమిచ్చింది. శంతను హజారికాలో బాగా నచ్చిన అంశాలు ఏమిటనే ప్రశ్నకు 'అతను అద్భుతమైన ప్రతిభావంతుడు. సెన్స్ ఆఫ్ హ్యూమర్ చాలా ఎక్కువ. నేను బాధలో ఉన్న ప్రతీ సందర్భంలో నవ్వించే ప్రయత్నం చేస్తాడు. తన కళ్ల ద్వారానే ప్రేమను ప్రకటిస్తాడు' అంటూ ప్రియుడిని ప్రశంసలతో ముంచెత్తింది. ఏదైనా చిన్న గొడవలు జరిగితే ముందు ఎవరు సారీ చెబుతారని మరో అభిమాని అడగ్గా..'ఆ విషయంలో మాత్రం నేను అస్సలు కాంప్రమైజ్ కాను. ముందుగా అతనే సారీ చెప్పాలి' అని శృతిహాసన్ పేర్కొంది. ఈ ఏడాది ఈ భామ తెలుగులో 'వాల్తేరు వీరయ్య' 'వీరసింహా రెడ్డి' చిత్రాలతో మంచి విజయాలను సొంతం చేసుకుంది.



## మిలమిల మెరుస్తున్న... మీరా జాస్మిన్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 9: సెకండ్ ఇన్నింగ్స్‌లో మీరా జాస్మిన్ దూసుకుపోతుంది. వరుస సినిమాలు చేస్తుంది. సోషల్ మీడియాలో ఫోటోషూట్స్‌తో ఇలా అలరిస్తుంది.

## పరువాలను దాయలేక తల్లడిల్లితూ..
### బిగ్ బాస్- బ్యూటీ జాకెట్ బటన్స్ విప్పి మరీ బ్లాస్ట్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 9:** విజయ్ దేవరకొండ భామ యషికా ఆనంద్.. సినిమాల కంటే అందాల ఆరబోతతోనే ఎక్కువగా డిస్కషన్ పాయింట్ అవుతుంది. ఈబ్యూటీ ఫోటో షూట్ చేస్తే కుర్రాళ్లకి దిమ్మతిరిగిపోతుండటం విశేషం. నోటా బ్యూటీ యషికా ఆనంద్ స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్‌గా నిలుస్తుంది. ఈ అమ్మడికి నటిగా కంటే ఐటెమ్ సాంగులే బాగా గుర్తింపు తెచ్చాయి. క్రేజ్‌ని తీసుకొచ్చాయి. అందుకే ఈ సెక్సీ భామ వాటికే ప్రయారిటీ ఇస్తుంది. నటిగా అడపాదడపా మెరుస్తుంది. అందాల విందుతో అలరిస్తుంది. తాజాగా ఈ భామ గ్లామర్ ట్రీట్ తో రెచ్చిపోయింది. హాట్ ఫోటో షూట్లతో దుమ్మురేపుతుంది యషికా. ఆమె బ్లాస్టింగ్ పోజులకు ఫ్యూజులు ఎగిరిపోవాల్సిందే. అంతగా ఓపెన్ అవుతుంది. తాజాగా ఈ సెక్సీ భామ మరోసారి రెచ్చిపోయింది. హాట్ షోటోతో మైండ్ బ్లాక్ చేస్తుంది. క్లోజప్ షాట్‌తో క్లోజ్‌గా టాప్ షో చేస్తూ పిచ్చెక్కిస్తుంది.



## మహేష్‌కు మంత్రి కేటీఆర్ స్పెషల్ విషెస్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 9:** సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెలువెత్తుతున్నాయి. సినిమా ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులే కాక రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన వారు కూడా విషెస్ తెలియజేస్తున్నారు.



మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా మహేష్ బాబుకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. హ్యాపీ బర్త్ డే బ్రో.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నా అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.కాగా, ప్రస్తుతం మహేశ్ 'గుంటూరు కారం' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. త్రివిక్రమ్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో మహేష్ ఊరమాస్ లుక్ లో ప్రేక్షకులను అలరించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడెప్పుడో రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచి టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వరకు అన్ని మాస్ అటెన్షన్‌ని క్రియేట్ చేసేలాగే కనిపించాయి. తాజాగా మహేష్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ మరో మాస్ పోస్టర్ ను విడుదల చేశారు. పోస్టర్ లో.. లుంగీలో కూర్చొని ఓ చేతిలో అగ్గిపెట్ట, మరో చేతితో సిగరెట్‌ను అంటిస్తూ కనిపించారు. శ్రీలీల, మీనాక్షీ చౌదరీలు హీరోయిన్‌లుగా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ స్వరాలు సమకూర్చుతున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 12వ తేదీన విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838